

వివరాలు మెయిన్‌లో

న్యాయ వ్యవస్థలో ప్రజాస్వరం సాముల రామిరెడ్డి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 30 మార్చి , 2026 | పేజీలు : 05

## ప్రాజెక్టుల పేరుతో హామీలు కాదు..

# రైతులకు నీరు కావాలి

### డిండి ప్రాజెక్టు ఆలస్యం రైతులకు నష్టం వెంటనే పూర్తి చేయాలి

### కెనాల్ స్థాయిల్లో లోపాలు సరిచేసి డిండి ప్రాజెక్టుకు నీరు అందించాలి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/నాంపల్లి :** డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు ఆలస్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రం లోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు.డిండి ప్రాజెక్టును పూర్తి చేసి దేవరకొండ,మునుగోడు నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందించి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నుంచి డిండి ప్రాజెక్టుకు నీరు తరలించే కెనాల్ స్థాయిల్లో తేడాలు ఉన్నాయని,440 స్థాయికి బదులుగా 436.7 వద్ద కెనాల్ ఉండటం వల్ల సుమారు 11 అడుగుల వ్యత్యాసం ఏర్పడుతుందని తెలిపారు.దీనివల్ల డిండి ప్రాజెక్టుకు నీటి సర ఫరా తగ్గే అవకాశం ఉందని హెచ్చరించారు.కాబట్టి ఎలాంటి స్థాయి వ్యత్యాసం లేకుండా సమాంతరంగా పనులు పూర్తి చేసి రైతులకు నిరంతర సాగునీరు అందించాలని కోరారు.ఇంది రమ్మ ఇళ్లు, ఆసరా పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు అర్హులైన



పేదలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి,మండల కార్యదర్శి సుదనబో యిన రమేష్,సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు,కార్యవర్గ సభ్యులు కోరె సత్తయ్య, ఊరిపాక వెంకటయ్య,దండిగా వెంక టయ్య,నాయకులు గిరిస్వామి,బుషిపాక యాదయ్య,ఉపస ర్పంచ్ అగ్గిరాజు,దామెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐలో చేరికలు :** మండల పరిధిలోని రాందాస్ తండా గ్రామ పంచాయతీకి చెందిన రాయి కుంట తండాలో ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మెగావత్ భీము డు, గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు వడ్త్యా బాలాజీ, మెగా వత్ సందీప్,మెగావత్ పవణ్,మెగావత్ బీమా,కొర్ర మున్నా పలువురు నాయకులు,యువకులు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు పందుగలు కప్పి సాధారణంగా ఆహ్వానిం చారు. సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి,పేదల సంక్షేమం కోసం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొ న్నారు.ఈ చేరికలతో మండలంలో సిపిఐ మరింత బలపడుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఆలేరు అభివృద్ధిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గళం

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఆలేరు నియోజ కవర్గ సమగ్ర అభివృద్ధి, సాగునీరు మరియు ప్రజా ఆరోగ్యంపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అసెంబ్లీ వేదికగా గళమెత్తారు. నియోజకవర్గంలోని రైతాంగ సమస్య లను, పెండింగ్ ప్రాజెక్టులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ఆయన పలు కీలక విజ్ఞ ప్తులు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు 15వ ప్యాకేజీ పనుల గురించి ప్రస్తావిస్తూ నియోజకవర్గంలో సుమారు 70 కిలోమీ టర్ల మేర కెనాల్ వెళ్తున్నా, స్థానిక రైతు లకు మాత్రం నీళ్లు అందడం లేదని ఆవే దన వ్యక్తం చేశారు. రెండు ప్రధాన చోట్ల ఓటి (అవుట్లెట్)లను ఏర్పాటు చేసి నీళ్లు విడుదల చేస్తే.. ఆలేరు, తుర్కపల్లి, రాజా పేట మండలాల్లోని దాదాపు 100 చెరు వులు నిండుతాయని, తద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని వివరించారు. ప్రభుత్వం వెంటనే దీనికి అవసరమైన నిధులు మంజూరు చేయా లని ఆయన కోరారు. గంధమల్ల రిజర్వా యర్ పనులకు నిధులు కేటాయించినం దుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే, బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యను ప్రధానంగా లేవ నెత్తారు. నిర్వాసితులకు రావాల్సిన పరి హారాన్ని త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే బి.ఎన్ తిమ్మా పురం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వ్యవసాయం దండుగ అన్న పరిస్థితి ఉండేదని, కానీ నేడు కాం గ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని పండు గలా మార్చి నిరూపించిందని ఐలయ్య ఈ సందర్భంగా కొనియాడారు. హైదరా బాద్‌వరంగల్ జాతీయ రహదారిపై ఉన్న ఆలేరు నియోజకవర కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాధాన్యతను వివరిస్తూ.. ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్గ్రేడ్ చేయా లని కోరారు. అదేవిధంగా, పెరుగుతున్న రోగుల దృష్ట్యా డయాలసిస్ సెంటర్‌ను 10 నుంచి 20 పడకల ఆసుపత్రిగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని ఆయన సభలో కోరారు.

# విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రతిపాదనలు వద్దు

### పారదర్శక విధానాలకే ఎస్‌టియు మద్దతు

### ఉపాధ్యాయ నియామకాలలో మార్పులు విద్యా వ్యవస్థకు ప్రమాదకరం : రాష్ట్ర అధ్యక్షుడు సదానందం గౌడ్

**ప్రజాపక్షం/నల్లగొండ :** విద్యా వ్యవస్థను బలహీనపరిచే ప్రతిపాదనలు వెంటనే ఉపసంహరించు కోవాలని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు సదానందం గౌడ్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని ఎస్ టియూ టీఎస్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన అత్యవసర సమావేశానికి ముఖ్య ఆయన అతి థిగా హాజరైన మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ నివేదికలోని పలు అంశాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 1500 మంది విద్యార్థులను ఒకే కేంద్రంలో చేర్చి మౌలిక సదుపా యాలు కల్పిస్తామన్న ప్రభుత్వ హామీల అమలు సాధ్యాసాధ్యాలపై సందేహం వ్యక్తం చేశారు.కేర ళలో అమలవుతున్న సెకండరీ విద్య విధానాన్ని,ప్రాథమిక విద్యలో గ్రామ పంచాయతీల భాగ స్వామ్యాన్ని ఉదాహరణగా తీసుకుని,రాష్ట్రంలో కూడా పారదర్శకమైన విధానాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.హెడ్మాస్టర్ల పదోన్నతుల్లో 50 శాతం ప్రమోషన్లు,50 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానం,అనంతరం ఐదేళ్లకు పూర్తిగా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేపట్టాలన్న ప్రతిపాదనలు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తాయని విమర్శించారు.జీఓఎంఎస్ 25 ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు నిబంధనను సవరించాలని,ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా,30 మంది విద్యార్థులకు ముగ్గురు,50 మందికి ఐదుగురు ఉపా ధ్యాయులు నియమించాల్సిందిగా సూచించారు.విద్యా హక్కు చట్టం ప్రకారం టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలు చేపట్టాలని, పర్యవేక్షణ కోసం రెగ్యులర్ అధికారులను నియ





మించాలని డిమాండ్ చేశారు.పాఠశాల విద్యార్థులకు ఏకరీతి రవాణా సౌకర్యం కల్పించా లని,తల్లిదండ్రులపై భారం మోపే విధానాలను వెంటనే రద్దు చేయాలని కోరారు.ఈ సమావే శంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తండు భానుప్రకాష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి రమేష్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందిమళ్ల నరేందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు,అసోసి యేట్ అధ్యక్షుడు కె.దత్తేశ్వర్,మహిళా విభాగం అధ్యక్షురాలు ఉదయరాణి,సోషల్ మీడియా ఇంచార్జ్ బాణావత్ సైదా నాయక్,మునుగోడు మండల అధ్యక్షుడు యం.వెంకటేశ్వర్లు,తిప్పర్తి మండల అధ్యక్షుడు కె. పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తితోనే మానసిక ప్రశాంతత

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** భక్తితోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. రెండవ భద్రాద్రిగా పేరొందిన కోదాడ పట్టణ పరిధిలోని తుమ్మరబండ పాలెం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా స్వామివారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఆయనకు ఆశీర్వచనాలు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరమ్మ, నరసింహారావు, శ్రీధర్, కృష్ణయ్య, శిరీష యల్లయ్య, చంద్ర మోహన్, కార్తీక్ పాల్గొన్నారు.

## అమ్మకు అక్షరమాల పరీక్షలు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో అమ్మకు అక్షరమాల కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం అభ్యర్థులకు అక్షరాస్యత పరీక్షలను నిర్వహించారు. విఓఏ మామిడి నిర్మల పరీక్ష ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల సమైక్య అధ్యక్షురాలు ఊట్కూరి మంజుల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు అక్షరాస్యత సాధించడం ద్వారానే సామాజికంగా ఎదగగలరన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపట్ల ఆసక్తి చూపాలని కోరారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు త్వరలోనే అధికారికంగా సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు.

## పోరాట కేంద్రాలుగా మారాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** పార్టీ కార్యాలయాలు పోరాట కేంద్రాలుగా మారాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. ఆదివారం అమరజీవి కామ్రేడ్ ధనియాకుల గుర్వయ్య స్మారకార్థం మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, గుంజ వెంకటేశ్వర్లు, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, గుర్రం గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## నివాళులు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాల నగరం గ్రామంలో గంధమల్ల చంద్రన్న యువతకి ఎలాంటి గ్రామ సర్పంచ్ థర్డ్ క్లాస్ విక్రమ్ పూలమాలవేసి మీ వాళ్ళు నడిపించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ లక్ష్మ మ్మ ముత్యాలు,పాల్గొన్నారు.



## కులగణనలో బిసిలను కూడా లెక్కించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఏప్రిల్ 1 నుంచి జరిగే కులగణనలో బీసీలను కూడా లెక్కించాలని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్‌కురుమ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా బీసీ సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం జరిగే జాతీయ కులగణనలో సమగ్ర కులగణన చేపడ్తామని నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. కేంద్రం రెండు దఫాలుగా జరుపుతున్న జనగణనలో మొదటి దఫా జరిగే కుటుంబాల లెక్కింపులో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను లెక్కిస్తూ బీసీ కుటుంబాలను మాత్రం ఎందుకు లెక్కించడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. బీసీ కుటుంబాలను కూడా లెక్కిస్తేనే భవిష్యత్తులో బీసీ సమగ్ర కులగణన డేటా సంపూర్ణంగా మొదటిసారిగి అధికారికంగా అందుబాటులోకి వస్తుందన్నారు. కుక్కలను, బర్రెలను, మిగతా జంతువులను లెక్కిస్తున్న ప్రభుత్వం బీసీలను ఎందుకు లెక్కించడం లేదని అన్నారు. కులగణణలో 33కాలంతోపాటు 34వ కాలంగా ఓబీసీ కుటుంబాలను కూడా చేర్చాలని అన్నారు. బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, దొనేటి శేఖర్, మందుల విజయ్‌కుమార్, నల్ల రమేష్, నల్ల సాయి, యాదగిరి, రమేష్, సాయి, మహేష్, సురేష్, సందీప్, శివకుమార్, కృష్ణ, శ్రీకాంత్,సాయి, సంతోష్, సతీష్ పాల్గొన్నారు.

## ఇతరులకు సహాయం చేసేవారే ఆర్యవైశ్యులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తాము జీవిస్తూనే ఇతరులకు సహాయం చేసేవారే ఆర్యవైశ్యలని శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణా ఫ్యాన్సీ భవన్‌లో శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా ప్రథమ సర్వసభ్య సమావేశం జిల్లా గౌరవ సలహాదారులు గోపారపు రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అట్టడుగు వర్గాన ఉన్న ఆర్యవైశ్యలకు సేవా సమితి ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో విద్య, వైద్యంకు ప్రాముఖ్యత నిస్తూ సేవలందించబోతుందన్నారు. కర్మకాండ భవన్, ఉచిత మెడికల్ క్యాంపులు, పేద ఆర్యవైశ్య వధువులకు పుస్తెలు, మెట్టెలు అందజేయడం, పేద ఆర్యవైశ్యుల కుటుంబంలో మరణించిన వారికి దహన సంస్కార నిధితో పాటు వేసవిలో చలివేంద్రం ఏర్పాటు, పదవ తరగతి, ఇంటర్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి నగదు పురస్కారం, రక్త దాన శిబిరాల నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరశెట్టి నాగరాజు, సోమ ప్రవీణ్ కుమార్, మిర్యాల సుధాకర్, మహంకాళి ప్రణీత్, కర్నాటి కృష్ణ, కోట శివ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్, గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 17వ వార్డు చింతలచెరువులో పర్యావరణ పరిక్షణలో భాగంగా గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటుదాం ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణంను కాపాడదాం అనే అంశంపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రజలకు ప్లాస్టిక్ నివారణపై, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించి ఇంటింటికి స్టిక్కర్‌లు అంటించి, చేతి సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోట కిరణ్, అలేఖ్య, బొలిశెట్టి మధు, మిర్యాల వెంకటేశ్వర్లు, సోమ హేమమాలిని, మిట్టపల్లి సువర్ణలక్ష్మి, యామా రజిని, తల్లాడ రామచంద్రయ్య, సోమ సురేష్, దేవరశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గణిత ల్యాబ్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రతి ఉన్నత పాఠశాలలో తప్పనిసరిగా రెండు గణిత పోస్టులు మంజూరి చేయడంతోపాటు గణిత ల్యాబ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కాకతీయ కాన్సెప్ట్ స్కూల్‌లో సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం టిఎంఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా జిల్లా అధ్యక్షులుగా మండవ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి జలగం పురుషోత్తంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొరివి కృష్ణ, అడిగె సతీష్, గుండా వెంకటేశ్వర్లు, నరేంద్ర స్వామి, మందాటి అశోక్, డి. కోటేశ్వరరావు, కె. శ్యామ్, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## విద్యుదాఘాతంతో మహిళ మృతి



**ప్రజాపక్షం/చివ్వెంల :** ఇంటి పనులు చేసుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంకు గురై ఓ మహిళ మృతి చెందిన సంఘటన గుంజలూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సుంకరి అంజమ్మ (70) అనే మహిళ ఆదివారం తన ఇంట్లో పనులు చేసుకుంటూ నీటి మోటార్‌ను ఆఫ్ చేయడానికి వెళ్ళగా ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురయ్యారు. దీంతో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆ సుపత్రికి తరలించారు. అంజమ్మ మృతితో ఆమె కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.



## ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజజీయర్ స్వామి సంకల్పంతో, ఆయన పర్యవేక్షణలో పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్‌లో ఘనంగా నిర్వహించిన శ్రీమహాలక్ష్మి యాగం కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఆదివారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆధ్యాత్మిక చైతన్యం పెరిగినప్పుడే సమాజంలో సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం తన లక్ష్యమని, ఎల్లప్పుడు ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యాగ మహోత్సవ కమిటీ ఛైర్మన్ బండారు కుశలయ్య, కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, ఆయిల్ శ్రీనివాస్, రేపాల పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

## హామీలు అమలు పరచకుంటే ఉద్యమాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకపంగు కాశయ్య హెచ్చరించారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ డిమాండ్ల సాధనకు రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య అధ్యక్షతన సోమవారం ఇందిరాపార్క్ హైద్రాబాద్‌లో జరిగే నిరాహార దీక్షకు మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ.12లక్షలు, సాగుకు భూమి కేటాయించాలన్నారు. ఎస్సీ కార్పోరేషన్‌కు రూ.15వేల కోట్లు విడుదల చేయాలని సూచించారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత



**ప్రజాపక్షం/రామన్నపేట :** లక్ష్మాపురం గ్రామ గుండాల దాసు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో సీఎంఆర్ఎఫ్‌కి అప్లై చేసుకోగా శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో మంజూరు అయిన 31 వేల చెక్కు మన గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల కృష్ణ గౌడ్, నవీన్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ, నీల నరసింహం, బత్తిని వెంకటేశం, పెద్దోళ్ల మల్లేశం, యాదయ్య, లచ్చయ్య, బత్తుల మల్లేష్, దాసరి మల్లేష్, నిరంజన్ పాల్గొన్నారు.

## అజయ్ మెడికల్ అండ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభోత్సవం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్ర పాలనగరం గ్రామంలో కొంగరి రాజలింగం ఏర్పాటు చేసిన అజయ్ ఫస్ట్ ఎయిడ్ & మెడికల్ షాప్ ప్రారంభంలో గ్రామ సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన మందులు ఇచ్చి గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ పుట్టల లక్ష్మ మ్మ ముత్యాలు, మందడి విద్యాసాగర్ రెడ్డి, గర్ధాస్ వినయ్, మంటి లింగస్వామి, మీర్ ఖాజా అలీపాల్గొన్నారు.





## విద్యార్థులు లక్ష్యాన్ని ముందే ఎంచుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ వనం సత్యేందర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో అసిసోయేషన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో టెక్నికల్ పేపర్ ప్రజంటేషన్, క్విజ్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం పలు కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రాజు, డాక్టర్ సిహెచ్. సురేష్ కుమార్, డాక్టర్ జి. వెంకటేష్, పి. రత్తయ్య, బి. శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

## అభాగ్యులకు నిత్యం అన్నదానం



**ప్రజాపక్షం/నాంపల్లి :** మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో కిట్టు రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 150 మంది అభాగ్యులకు నిత్యం అన్నదానం మరియు ఆశ్రయం కల్పిస్తున్నారు.మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రేరణగా తీసుకుని,ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.నాంపల్లి మండలం టిపి గౌరారం గ్రామానికి చెందిన కిట్టు రెడ్డి ఈసేవా కార్యక్రమంతో పదిమందికి ఆదర్శంగా నిలిచారు. గ్రామస్తులు ఆయన సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## మాజీ పిసిసి కార్యదర్శి జన్మదినం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట పట్టణంలో ఆదివారం మాజీ పిసిసి కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ రామన్నపేట పట్టణ అధ్యక్షులు ఎండీ జమిరుద్దీన్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి కేకు కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోటే రమేష్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ జెల్ల వెంకటేశం, వార్డు సభ్యులు అబ్దుల్ వాహిద్ మహమ్మద్ (అంజాద్), కొమ్ము శేఖర్, బండ లింగస్వామి, సుదర్శన్ పాల్గొన్నారు.

## ఎంపిని కలిసిన దైద రవీందర్

**ప్రజాపక్షం/నకిరేకల్ :** భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.



## అత్యాధునిక సౌకర్యాలతో కార్ సర్వీసెస్ ప్రారంభం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** అత్యాధునిక సౌకర్యాలతో కార్ సర్వీసెస్ ను ప్రారంభించడం అభినందనీయమని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో గల కరెంట్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్రోమెన్ ఆటో డీటెయిలింగ్ స్టూడియోను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నల్లగొండ పట్టణం స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతుందని అదే దిశగా పట్టణంలో వ్యాపార రంగాలు ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.యువత ఉపాధి మార్గాలు ఎంచుకొని వ్యాపార రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు.పట్టణంలో ఉన్న కారు వినియోగదారులకు ఈ సర్వీసెస్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.నిర్వాహకులు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో వస్తున్న అన్ని ప్రముఖ కంపెనీల కార్లకు ఇక్కడ నిపుణులైన మెకానిక్ల ద్వారా తక్కువ ధరకే నాణ్యమైన సర్వీసింగ్ చేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల జానకి మోహన్ రెడ్డి, కార్పొరేటర్ లు గుమ్మల జానకి మోహన్ రెడ్డి, ఏదుల శ్రీధర్ రెడ్డి,రేగట్టే అండాలు లింగస్వామి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,నిర్వాహకులు మమ్మనూరు మనోజ్,మధుసూదన్ రెడ్డి,కంచరకుంట్ల వెంకటరెడ్డి,దోనాల నాగార్జున్ రెడ్డి,ఎరగని అంజయ్య తదితరులు ఉన్నారు.

## మర్యాల రోడ్డుకు మోక్షం ఎప్పుడో?




**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని చీకటిమామిడి నుంచి భువనగిరి మండలం వడపర్తి వరకు నిలిచిన రోడ్డు పనులు పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ, సిపిఐ (ఎం) సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని మర్యాల రోడ్డుపై ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తనను గెలిస్తే సంవత్సరంలోపు డబల్ రోడ్డు వేయిస్తానని ఇచ్చిన హామీని కాంట్రాక్టర్ ఆ హామీని తుంగలో తొక్కేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య 2024 మార్చి 15న భువనగిరి మండలం వడపర్తి జాతీయ రహదారి నుండి వయ మర్యాల మీదుగా దేవుని తండా వరకు 8 కి మీ మొదటి టెండర్, దేవుని తండా నుండి చీకటి మామిడి గ్రామం వరకు మరో 3కి మీ వరకు రెండో టెండర్ కింద 18 కోట్ల మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి రాక్యాల శ్రీశైలం, సిపిఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, ఎస్ఎఫ్ఎఐ జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు, మండల కార్యదర్శి ధరావత్ జగన్ నాయక్, నాయకులు పిట్టల శంకర్, రాజప్ప, దేవేందర్, రాకేష్, మోహన్, అవినాష్, శివ, బన్నీ జగన్, మణి కంఠ, సాయి పాల్గొన్నారు.

## వీధి కుక్కల విజృంభణకు అడ్డుకట్ట లేదా?



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఇక్కడ అక్కడా అనే తేడా లేకుండా ఏ సందు చూసినా వీధి కుక్కల విజృంభన దాడి రోజు రోజుకు పెరిగిపోతుండడంతో ప్రజలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. దారిన వెళ్లే పిల్లలు విద్యార్థులు వృద్దులు మహిళలు, సైకిల్, ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని వెంబడించి మరీ దాడి చేస్తున్నాయి. ఎక్కడ మీద పడీ వేట కుక్కల వలె కరుస్తాయోనని బెంబేలెత్తి పోతున్నారు. వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ పెద్దగా అరుస్తూ స్వైర విహారం చేస్తూ దర్శనమిస్తున్నాయి. చిన్నపిల్లలు, మహిళలు కనబడితే చాలు తరిమి తరిమి దాడి చేస్తున్నాయి. అప్పుడప్పుడు పిచ్చి కుక్కలు దర్శనమిస్తూ కనబడిన కుక్కల గొంతులను కొరికి చంపే ఘటనలు దర్శనమిచ్చాయి. కొద్ది రోజుల క్రితమే వీధి కుక్కలు ఓ బాలుడిపై విరుచుకుపడి కనుగుడ్డును పీకేసిన ఘటన అందరిని కలచివేసిన విషయం తెలిసిందే. ఈ అంశంపై నిర్లక్ష్యం వహించిన అధికార సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు వీధి శునకాల బారి నుండి మనల్ని రక్షించేందుకు ఎలా అడ్డుకట్ట వేస్తారో చూడాలి మరీ.

## రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలి




**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని, గత కాలం నుండి వెనకబడిన రామన్నపేట ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పాత నియోజకవర్గంగా వెలిసిలిన రామన్నపేట నేడు మండల కేంద్రంగా పరిమితమై అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ప్రస్తుతం జరగబోయే నియోజకవర్గ పునర్ విభజనలో రామన్నపేట ను నియోజకవర్గంగా పునరుద్ధరించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. నియోజకవర్గానికి అవసరమగు కార్యాలయాలు, నైసర్గిక స్వరూపం రామన్నపేటకు ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు హనుమంతు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి : అనంతుల

**ప్రజాపక్షం/గుండాల;** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాలకు స్థలాలను కూడా కేటాయించి రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు పండించిన పంటను దాళారులకు అమ్ముకొని నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిఏసిఎస్, ఐకేపి కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోళ్లు చేయాల్సి ఉండగా నేటికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని ఇప్పటికైనా తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి, మద్దతు ధరను అందించి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు.

## రాంగ్‌సైడ్ డ్రైవింగ్ ప్రాణాలకు ముప్పు




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రహదారి నిబంధనలు పాటించడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని సూర్యాపేట పట్టణ సిఐ వెంకట్ అన్నారు. ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల జంక్షన్ వద్ద అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంగ్‌సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలను వాహనదారులకు వివరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రాణాంతకమని హెచ్చరించారు. ఎస్ఐలు సాయిరాం, ఏడుకొండలు మాట్లాడుతూ రాంగ్‌సైడ్ డ్రైవింగ్ ప్రాణాంతకమని, యువత హెల్మెట్ ధరించి నిబంధనలు పాటించాలని కోరారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది, వాహన చోదకులు పాల్గొన్నారు.

## పురపాలికలో 2026,27 వార్షిక బడ్జెట్



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మునిసిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అధ్యక్షతన, మునిసిపల్ కమిషనర్ పూర్ణచందర్ సమక్షంలో ఆదివారం మున్సిపాలిటి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2026/27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వం గ్రాంట్లు కలుపుకొని మునిసిపల్ ఆదాయం రూ. 51,90,79,00, 2026,27 బడ్జెట్ అంచనా ఖర్చు రూ. 55,25,39,000 బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈసమావేశంలో వైస్ చైర్మన్ జూవేరియా తబస్సుమ్, కౌన్సిలర్లు గుండాల పద్మ, పొట్ట మురళి, సుమలత, రైస్, శ్రీకన్య, యునుస్, సాయిచంద్రగౌడ్, అజయ్‌చంద్ర, చంద్రకళ, మాధవి, నవీద్, అంకులమ్మ, భవాని, సావిత్రి, రూప్లనాయక్, మధు, అంజిగౌడ్, శ్రీధర్‌గౌడ్, మేనేజర్ అర్చన, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్‌గౌడ్, టిపిఎస్ వర్షిక, జూనియర్ అకౌంటేంట్ పద్మ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు.ఆదివారం నకిరేకల్ మండలం ఓగోడు గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్యాస్ ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాచకొండ వెంకన్న,మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య.మర్రి బక్కయ్య అక్కెనపల్లి,సైదులు చిట్టి పాక విజయ్,అక్కనిపెల్లి ఉపేందర్,చిట్టిపాక ముత్తయ్య పాల్గొన్నారు.



## ఘనంగా వేణుగోపాల స్వామి రథోత్సవం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** శ్రీరామనవమిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం తెల్లవారు జామున భక్తుల కరతాలదారుల మధ్య వేణుగోపాల స్వామి గోవిందా గోవిందా అని నామ స్మరణతో స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి , ఆలయ చైర్మన్ టంటం లక్ష్మయ్య, ఉపసర్పంచి గోలి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నేడు స్వామి వారి చక్రస్రావంతో వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## కుక్కల పట్టివేత



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ కుక్కలను పట్టివేత కార్యక్రమం ఆదివారం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీలో అన్ని వార్డులలో కుక్కలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కుక్కలు ఎక్కువగా గుంపులు ఉన్నచోటు వాట్సప్ ద్వారా కౌన్సిలర్లకు, మున్సిపల్ సిబ్బందికి సమాచారం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు ధాన్యం కొనుగోలు కేంద్ర స్థల పరిశీలన

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల గత కొంతకాలంగా రైతులకు దాన్యం కొనుగోలు కేంద్రం లేక ఇబ్బందులు పడుతున్న సందర్భంగా బోనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఇతర గ్రామాలకు వెళ్లకుండా వారికి అందుబాటులోనే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసిన సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, జిల్లా నాయకులు ఫోటోల శ్యామ్ గౌడ్, మాజీ ఎంపీపీ ఎరుకలి సుధాకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# విలువలతో కూడిన విద్యను అందిచడమే ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ లక్ష్యం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రానున్న కాలంలో విద్యావ్యవస్థ బలోపేతం లో భాగంగా ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి అవసరమైన అన్ని విధానాలను విద్యార్థులకు సమకూర్చి విలువల తో కూడిన విద్యా అందిచడం ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ ముఖ్య ఉద్దేశమని ఎస్ఆర్ జోనల్ ఇంచార్జ్ ధోనాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్లగొండ పట్టణంలోని రామగిరిలో గల పద్మజ్యోతి కాంప్లెక్స్‌లో విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ ఫోకస్ బ్రాంచ్‌ని ధోనాల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ విద్యావ్యవస్థ బలోపేతం లో భాగంగా ప్రతి విద్యార్థి నాయకత్వం పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి అవసరమైన అన్ని విధానాలను విద్యార్థులకు సమకూర్చి విలువల తో కూడిన విద్యా అందిచడం ఫోకస్ బ్యాచ్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ విద్యాసంస్థల ఛైర్మెన్. ఎనగందుల వరదా రెడ్డి,డైరెక్టర్ సంతోష్ రెడ్డి ,సీఈఓ సురేందర్ రెడ్డిలు నల్లగొండలోలో నూతన ఫోకస్ బ్రాంచ్ హై స్కూల్ ఏర్పాటు కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మజ్యోతి కాంప్లెక్స్ చైర్మన్ మీలా యాదగిరి,ఎస్ ఆర్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్తిరెడ్డి గూడెంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ముత్తిరెడ్డిగూడెంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, ఉపాధ్యక్షులుగా దేవరాజు పోచయ్య, గంధమల్ల పాండు, కడమంచి బాలనర్సింహ్మాలను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా పన్నీరు భరత్, మంచాల మత్స్యగిరి వ్యవహరించనున్నారు. కార్యదర్శులుగా ఆడెపు మహేందర్, ఆడెపు నరేష్, దేవరాజు మహేందర్ బాధ్యతలు చేపట్టగా, కోశాధికారిగా మంచాల సత్యనారాయణ నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గంధమల్ల ఉప్పలయ్య, ఆడెపు ఉపేందర్, మంచాల సుదర్శన్, దేవరాజు సిద్ధిరాములు, ఆడెపు శ్రీకాంత్, ఆడెపు స్వామి, చిట్టిగల్ల మహేందర్, కళ్లెం సుధాకర్, మంచాల సన్నీ కుమార్ తదితరులు ఉన్నారు. గౌరవ సలహా దారులుగా ఆడెపు శ్రీనివాస్, గుజ్జుక మల్లేష్, గంధమల్ల నర్సింహ్మా, ఆడెపు సోములు, గుర్రాల నాగరాజు ముదిరాజ్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో త్వరలోనే అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన ఆశయాలను గ్రామ ప్రజల్లో విస్తరింపజేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రాములవారి ఊరేగింపు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం, గ్రామంలోని రాముల గుట్ట మీద వెలసిన రాములవారి సన్నిదిలో శ్రీరామనవమి పర్వదినం రోజున పత్తిపాటి వంశస్థుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణము వైభవంగా నిర్వహించారు. కళ్యాణం జరిగిన తర్వాతి రోజు మరుసటి రోజు ఆదివారం సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులను గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. మహిళల బజానకోలాటాలు, మేల తాళాలు, వాయిద్యాలు, భక్తుల భజనలు కీర్తనల నడుమ శ్రీ సీతరామచంద్ర మూర్తి ఊరేగుంపు, దీపాల కాంతుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాములగుట్టమీదినుంచి స్వామి స్వయంగా ఊరిలోకి ఊరేగింపుగా వచ్చే తరుణంలో ప్రతి గడపనుంచి మంచినీల్ల బిందెలతో స్వామివారి పాదాలకు నమస్కరిస్తూ స్వాగతించి పూజలు నిర్వహించారు. కన్నుల పండుగగా జరిగిన సీతారాముల కళ్యాణాన్ని, ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారామ భక్తిని చాటుకున్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల ఘన సన్మానం

**ప్రజాపక్షం/చండూరు:** మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గాన్ని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు కోడి సుష్మ వెంకన్న,జెల్ల ధనమ్మ శ్రీనివాస్,కటికం రమేష్,తేలుకుంట్ల




రాజకుమారి చంద్రశేఖర్,కలిమికొండ పారిజాత జనార్ధన్,బుషిపాక వాసు, కొండ్రెడ్డి మధు,సామ సుజాత యాదవ రెడ్డి తదితరులను శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ నూతన పాలకవర్గం చండూరు పట్టణ అభివృద్ధికి కృషి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు గోన సత్యనారాయణ రావు,సభ్యులు గాలంక జీవరత్నం, పోలా జగతయ్య,పాల్వాయి నరసింహారెడ్డి,రాజలింగం మహబూబ్,శేఖర్, ముత్తయ్య, సోమయ్య పాల్గొన్నారు.



## పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల ద్వారానే సాధ్యం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా ఇల్లు లేని పేదలకు సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి పునరుద్ధరించారు. పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో లబ్ధిదారుడు ఆ గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల మహాలక్ష్మి దానయ్య నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో పిల్లాయిపల్లి గ్రామానికి 45 ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందుకుగాను 6 ఇల్లు పూర్తయి గృహప్రవేశాలు జరిగినట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిసె భూషణ్ గౌడ్ ఉపాధ్యక్షులు అంజయ్య, లింగాల మల్లేష్, వార్డు సభ్యులు తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే 'కుంభం' చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ఆకుతోటబావితండా, కాండ్లకుంటతండ, పచ్చర్ల బోడుతండా, సూరెపల్లి రైతుల కోసం లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద ట్రాన్స్ఫార్మర్ ఇప్పించి రైతులకు నీళ్లు వచ్చేలా చేయించినందుకు ఆకుతోట బావితండ సర్పంచ్ కెతావత్ నరేందర్ నాయక్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పచ్చని పోలాలల్లో ఆదివారం ఉదయం లిఫ్ట్ ఇరిగేషన్ రైతులు పాలాభిషేకం చేశారు. నేడు రైతులకు కన్నీళ్లు తుడిచేందుకు వందల మంది రైతుల పోలాలో నీరు అందించిన ఘనత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికే దక్కుతుందని ఈసందర్భంగా రైతులందరు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రుణపడి ఉంటారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ కెతావత్ మహేందర్ నాయక్, ఉప సర్పంచ్ మెగావత్ హన్మంతు నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు కెతావత్ ఉమ్లా నాయక్, కెతావత్ రాజు, ధరావత్ పాండు నాయక్, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ కెతావత్ సుధాకర్ పాల్గొన్నారు.

## శాంతిస్థాపన అత్యంత కీలకం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచంలో శాంతిస్థాపన అత్యంత కీలకమని సామాజికవేత్త, పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ అన్నారు. విశ్వాస పరిచర్య ప్రార్ధన మందిరంలో ఆదివారం 40రోజుల ఉపవాస దీక్షలో భాగంగా మట్టలతో ప్రధాన వీదుల్లో ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమకాలిన పరిస్థితుల్లో ప్రపంచంలో శాంతి అతి ముఖ్యమన్నారు. యుద్ధాల వల్ల ప్రాణ, ధన, ఆస్తి నష్టం సంభవిస్తుందని, సత్వరమే యుద్దాలను ఆపాలని సూచించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి, జనార్ధన్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పార్టీ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ టీడీపీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్‌టీఆర్ బడుగు, బలహీనవర్గాల కోసం అట్టడుగు వర్గాల కోసం దగా పడ్డ తెలుగుజాతి కోసం పార్టీని అంకితం చేశారన్నారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద ఎన్‌టీఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిలకల వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు గర్దాస్ ప్రభాకర్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు ముక్కర అంజిబాబు, ఉప్పలపాటి గోపాలకృష్ణ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరు:** తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీఅని ఆ పార్టీ మునుగోడు నియోజవర్గం నాయకులు అబ్బనగోని అంజయ్య యాదవ్ అన్నారు. మార్చి 29 టిడిపి ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని ఆదివారం చండూరులోని కస్తాల రోడ్డ్ కూడలీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూతమాలలు వేసిన అనంతరం కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎండి షరీఫ్ , చండూరు పట్టణ అధ్యక్షుడు గంట అంజయ్య , మాజీ మండల అధ్యక్షుడు ఎర్రజెల్ల లింగయ్య , బోడ బిక్షమయ్య , కృష్ణయ్య , రాములు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట** : తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రామన్నపేట మండల తెలుగుదేశం పార్టీ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, తెలుగుదేశం పార్టీ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నకిరేకంటి గణేష్, మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ వస్కుల కృష్ణయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. జిల్లా నాయకులు అమరేందర్‌రెడ్డి, చందంపేట మండల అధ్యక్షులు బ్రహ్మాచారి, మండల అధ్యక్షులు శ్రీను, గుడిపల్లి అధ్యక్షులు నర్సింహా, నేరేడుగొమ్ము అధ్యక్షులు ధనయ్య, కృష్ణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నకిరేకల్** : మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.మాజీ దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,భువనగిరి పార్లమెంట్ అదహక్ కమిటీ సభ్యుడు గద్దపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారకరామారావుకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పుల మల్లయ్య,పార్టీ కార్యదర్శి,విద్యా కమిటీ వైస్ చైర్మన్ గాజుల బిక్షం,ఉపాధ్యక్షుడు మాద సైదులు,నాయకులు తలకొప్పుల



యాదయ్య, గద్దపాటి ఎల్లయ్యలను పార్టీ తరఫున ఘనంగా సన్మానించారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ రేగు బాల నరసయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నాతి బిక్షపతి, మల్లం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ కార్యాలయంలో టిడిపి జెండా అవిష్కరణ చేసి,ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి,కేక్ కట్ చేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్కుమార్,గుండు వెంకటేశ్వర్లు,తేలు రవి,బక్కతోళ్ల ఇస్తారి,ఎంకెఐసిద్ధిక్,గంగాధర్ స్వరాజ్,భూతం వెంకటయ్య,ఆరెళ్ల కొండల్,కూరం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : మొబైల్ షాపు యజమానులు కంపెనీ బ్రాండ్లను విక్రయించి వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఆయన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. 2009లో సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ ఏర్పడినప్పుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతులు మీదుగా మొదటగా కార్యాలయాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. నేడు కార్పోరేట్ సంస్థలకు ధీటుగా మొబైల్ షాప్ యజమానులు సేవలను అందించాలని, కస్టమర్లకు నాణ్యత గల సర్వీసింగ్ ఇవ్వాలన్నారు. మొబైల్ యాక్సెసరీస్ అమ్మకాలు పెంచుకోవాలన్నారు. దాదాపు 400 మంది సభ్యులు సూర్యాపేట పట్టణ మొబైల్ షాప్స్ అసోసియేషన్‌లో సభ్యులుగా ఉండడం సంతోషంగా ఉందని అన్నారు. ఎవరైనా డుప్లికేట్ మొబైల్స్ అమ్ముతున్నారని తెలిస్తే అసోసియేన్ ద్వారా వారిపై చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండపల్లి దిలీప్‌రెడ్డి, నాయకులు మోరిశెట్టి లక్షాది, అసోసియేషన్ నాయకులు సయ్యద్ గౌస్ పాషా, నర్సింగ్ సూరి, మాడుగుల జయప్రసాద్, బెలిదే ముకుందం, యర్రమల్ల ప్రసాద్, బండి శ్రీనివాస్, బత్తుల శశిధర్, ఉప్పల శ్రవణ్ కుమార్, జాలగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి



**ప్రజాపక్షం/రామన్నపేట** : జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థల విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ జరుగుతుందని, అనుమతులేని పాఠశాలలకు గుర్తింపు రద్దు చేయాలని, రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత అన్నారు. ఆదివారం రామన్నపేట మండలంలోని ఎస్ఎఫ్ఐ మండల కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి పర్మిషన్ లేకుండా పుట్టగొడుగుల ప్రైవేట్ విద్యాసంస్థలు వస్తున్నాయని, విద్యా సంవత్సరం ముగింపు దశకు వస్తున్న సందర్భంగా విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజుల దోపిడీ ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్నారు. జిల్లాలో ఎలాంటి అనుమతి లేకుండా వస్తున్న విద్యా సంవత్సరంలో ప్రైవేట్ విద్యా సంస్థలకు జిల్లా విద్యాశాఖ అధికారి కొమ్ముకాస్తున్న పరిస్థితి ఉన్నది.జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని, దాంతో పాటు రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల ఉదయ్‌పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. వన్ టౌన్ సీఐ నాగభూషణరావు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రానికి చెందిన కందాల హరికృష్ణ(45) మిర్యాలగూడ పట్టణంలో నివాసం ఉంటూ పాలకీడులోని ఆలయంలో పూజారిగా పనిచేస్తున్నారు. ప్రతిరోజు తెల్లవారుజామున మిర్యాలగూడ నుంచి వెళ్లి ఆలయంలో పూజా కార్యక్రమాలు ముగించుకోని తిరిగి వస్తుంటారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఆలయంలో పూజలు చేసేందుకు వెళ్తుండగా పట్టణ పరిధిలోని రాంనగర్ బంధం వద్ద లారీ ఢీ కొట్టింది. ఘటనలో తీవ్ర గాయాలపాలైన హరి రామకృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# అజ్ఞాత ‘కాల్స్’..అంతులేని బెదురు..!

### తీసుకోని అప్పుకు సంబంధం లేని వారిపై వేధింపులు

### రోజుకు 30-40 ఫోన్‌కాల్స్..బూతులతో దాడి...సైబర్ ముఠాల బరితెగింపు



**ప్రజాపక్షం/నకిరేకల్:** సెల్‌ఫోన్ ఒకప్పుడు బంధాలను కలిపే సాధనంగా ఉండగా,నేడు కొందరి చేతుల్లో అది వేధింపుల ఆయుధంగా మారింది. తెలియని నంబర్ల నుంచి వస్తున్న కాల్స్‌తో సామాన్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.ఫోన్ ఎత్తగానే అసభ్య పదజాలంతో దూషించడం బాధితులను కలవరపెడుతోంది. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం చెర్వుఅన్నారం గ్రామంలో ఈసైబర్ వేధింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. గ్రామానికి చెందిన పలువురికి ఒక వ్యక్తి తీసుకున్నట్లు చెప్పే లోన్ పేరుతో వరుస కాల్స్ వస్తున్నాయి.తమకు సంబంధం లేదని చెప్పినా వినకుండా రోజుకు 30 నుంచి 40 కాల్స్ చేస్తూ వేధిస్తున్నారని బాధితులు చెబుతున్నారు.లోన్ వివరాలు ఇవ్వాలని అడిగినా స్పందన లేకపోవడం, బ్యాంకుల్లో చెక్ చేస్తే ఎలాంటి లోన్ లేకపోవడం పరిస్థితిని మరింత అనుమానాస్పదంగా మారుస్తోంది. ఈ కాల్స్ కారణంగా అత్యవసర ఫోన్ కాల్స్ కూడా ఎత్తలేని పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు.పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వేధింపులు ఆగకపోవడంతో కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయి. ఫోన్ మోగితేనే భయపడే స్థితి నెలకొంది.ఇలాంటి సైబర్ మోసాలు పల్లె, పట్టణం తేడా లేకుండా పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అనుమానాస్పద లింకులు, యాప్‌లు, వ్యక్తిగత వివరాల షేరింగ్ వల్ల ఫోన్ నంబర్లు మోసగాళ్ల చేతికి చేరుతున్నాయనే అనుమానం వ్యక్తమవుతోంది.

**ఫోన్ ఎత్తాలంటే భయమేస్తుంది : బాధితుడు విశ్వజ్ఞాచారి**



వారం రోజులుగా నిరంతర కాల్స్‌తో ఇబ్బంది పడుతున్నాం.ఫోన్ ఎత్తితే బూతులు తిడుతున్నారు.లోన్ వివరాలు అడిగినా చెప్పడం లేదు. బ్యాంకులో చెక్ చేస్తే ఎలాంటి లోన్ లేదన్నారు.అత్యవసర కాల్స్ కూడా ఎత్తలేని పరిస్థితి వచ్చింది మమ్మల్ని రక్షించాలి బాధితుడు జి. విశ్వజ్ఞాచారి వేడుకుంటూన్నారు.

**అప్రమత్తంగా ఉండాలి: కొండల్ రెడ్డి సిఐ శాలిగౌరారం**



తెలియని నంబర్లను బ్లాక్ చేయాలి.సైబర్ కాల్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,అనుమానాస్పద యాప్‌లు,లింకులు ఓపెన్ చేయకూడదు.ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరికీ ఇవ్వకూడదు.అనవసర లోన్లకు స్పందించకూడదు.ఇలాంటి వేధింపులు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలని సిఐ శాలిగౌరారం కొండల్ రెడ్డి ప్రజలకు సూచించారు.